ప్రజాశక్తి

ఆదివారం 21 మే 2023 | 8 పేజీలు

గుంటూరు | పల్నాడు

మళ్లీ అకాల వర్షాలు

కొనసాగుతున్న వేసవి తీవ్రత

పిడుగుపాటుకు వ్యక్తి మృతి, ఐదుగురికి గాయాలు

నిడమర్రులో షెడ్డుకూలి 27 మందికి గాయాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వేసవి తీవ్రత కొనసాగుతోంది. రెండు జిల్లాల పరిధిలో శనివారం గరిష్ఠంగా 43 నుంచి 46డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. గత 10 రోజులుగా ఈ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. వేసవి తీవ్రతతో పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటలవరకు దశల వారిగా ఈదురుగాలులు, వర్షాలు, పిడుగు పాటు ఘటనలు చోటుచేసు కున్నాయి. ఈదురు గాలులకు మంగళగిరి మండలం నిడమర్రులో శనివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ఆకస్మికంగా గాలులు బీభత్సం సృష్టించాయి. లే అవుట్లను ఏర్పాటు

నిడమర్రులో ఈదుర గాలులకు కూలిన టెంటు

చేస్తుండగా గాలి, వాన రావడంతో కూలీలంతా చెల్లాచెదురయ్యారు. కొంతమంది బురదలో జారిపడ్డారు. వర్షం దాటికి తాత్కాలిక షెడ్డు కిందకు పలువురు పరుగులు తీయగా వెంటనే మరింత గాలి పెరిగి ఈ షెడ్డు కూలిపోవడంతో 27 మంది గాయపడ్డారు. వీరిని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి ప్రకటించారు. ఇదిలా ఉండగా క్షత గాత్రులను సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎయిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు.

పిడుగుపడి వ్యక్తి మృతి

శనివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో మేడికొండూరు మండలం జంగంగుంట్ల పాలెం వద్ద చెట్టుపై పిడుగుపడి ఒకరు మృతి చెందగా మరో ఐదుగురు గాయపడ్డారు. గుంటూరు నుంచి రెండు ద్విచక్ర వాహనాలపై రెండు కుటుంబాల వాళ్ళు పెళ్లికి మాచర్ల బయలు దేరారు. మేడికొండూరు మండలం జంగం గుంట్ల పాలెం వద్దకు చేరుకున్నారు. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలితో తేలిక పాటి వర్షం పడుతుండగా వారు చెట్టుకింద నిరీక్షిస్తుండగా ఆకస్మికంగా పిడుగు పడింది. గుంటూరు సంగడిగుంటకు చెందిన బత్తుల సాంబయ్య (45) అక్కడికక్కడేమృతి చెందారు. గాయపడిన వారిలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గాయపడిన వారిలో మల్లె అనూష, బత్తుల ఆదిలక్ష్మి, మల్లె సాంబశివరావు, బాలుడు వర్ధన్, మారో చిన్నారిని సత్తెనపల్లి ఏరియాఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో

2లో

ధర్నాలో చేస్తున్న కార్మికులు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏసీ కాలేజి ఎదురుగా ఉన్న చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల చేనేత సంక్షోభంలో చిక్కుకున్నదని, చేనేత కార్మికులు ఆకలి చావులకు బలి అవుతున్నారన్నారు. చేనేతపై జిఎస్టి విధించటం వల్ల ఈ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘించిన పవర్‌లూమ్ యజమానులకు బిజెపి ప్రభుత్వం రాయితీలు ఇవ్వటం వల్ల పవర్‌లూమ్‌లను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం రూ.200 కోట్లే కేటాయించటం అన్యాయమన్నారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రూ.5వేల కోట్లు కేటాయిస్తామన్న బిజెపి 8 ఏళ్లలో రూ.4432 కోట్లే కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదన్నారు. చేనేత కార్మికులకు నేతన్న నేస్తం ఇంటిలో మగ్గం ఉన్న వారికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. షెడ్ కార్మికులకు కూడా ఈ పథకం వర్తింప చేయాలని

2లో

26న వెంకటపాలెంలో సిఎం సభ

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

2లో

గుంటూరు జిల్లాలో విద్యుత్ కోతల్లేవు

అంతరాయం లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్

చేనేత వస్త్రాలపై భారీ డిస్కౌంట్

ఆప్కోలో పాత నిల్వలను క్లియర్ చేసేందుకు ప్రత్యేక చర్యలు

66 శాతం వరకు రిబేటు : ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఆప్కోలో పేరుకుపోయిన చేనేత వస్త్ర నిల్వలను క్లియర్ చేసి నేత కళాకారులకు నిరంతర ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తెలిపారు. అందులో భాగంగా ఆప్కో వస్త్ర దుకాణాల్లో చేనేత వస్త్రాలను భారీ డిస్కౌంట్‌తో విక్రయిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఎంటిఎంసి పరిధిలోని ఎర్రబాలెం ఆప్కో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను ఆయన ప్రారంభించి, ప్రసంగించారు. చేనేతల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆప్కో ద్వారా చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం సహకార సంఘాల బలోపేతానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఆప్కోలో దాదాపు రూ.పది కోట్ల విలువ చేసే వస్త్ర నిల్వలు వున్నాయన్నారు. వాటన్నింటినీ త్వరితగతిన విక్రయించేందుకు గాను ఎంపిక చేసిన వస్త్రాలపై 33 నుండి66 శాతం రిబేటు ఇస్తున్నట్టు చెప్పారు. దీంతో కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు ప్రైవేటు దుకాణాలకు ధీటుగా ఆప్కో షోరూములను అభివృద్ధి పరిచేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆప్కో షోరూముల్లో ఈ డిస్కౌంట్ సేల్ అందుబాటులో ఉంటుందన్నారు. బయటి మార్కెట్‌లో స్వచ్ఛమైన చేనేత వస్త్రాలు దొరికే పరిస్థితి లేదని, కేవలం ఆప్కో షోరూముల్లో మాత్రమే చేనేత మగ్గంపై నేసిన వస్త్రాలు లభిస్తాయని చెప్పారు. ఉప్పాడ, వెంకటగిరి, మంగళగిరి, గద్వాల, ధర్మవరం, మదనపల్లె,

2లో

5న ఉమ్మడి గుంటూరు రైతు సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతుల్ని చైతన్యపరిచేందుకు జూన్ 5న గుంటూరులో ఉమ్మడి గుంటూరు జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం డాక్టర్ కొల్లా రాజమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అదానీ, అంబానీలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని, బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా గత కొంత కాలంగా రైతు సంఘాలన్నీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నాయని చెప్పారు. కర్ణాటకలో బిజెపి ఓటమిలో రైతు సంఘాలు గణనీయమైన పాత్ర పోషించాయని పేర్కొన్నారు. గుజరాత్ చెందిన అమూల్య డైరీ ఏర్పాటు చేయటానికి కర్ణాటకలో సహకార రంగంలో ఉన్న నందిని డైరీని దెబ్బతీసే విధంగా చేసిన ప్రయత్నాన్ని రైతులు తిప్పికొట్టారన్నారు. కేంద్రం రైతుకు ఇస్తున్న రూ.6వేలను గొప్పగా ప్రచారం చేసుకుంటుదని, అదే కేంద్రం ఒక్కో రైతు దగ్గర వివిధ రూపాల్లో రూ.60 వేలు దోపిడీ చేస్తుందని విమర్శించారు. రాష్టంలో ప్రధాన పార్టీలు అన్ని బిజెపి కి వత్తాసు పలకడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు, కౌలు రైతులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటే వారికి తోడ్పాటు అందించే పరిస్థితి కనిపించట్లేదన్నారు. రైతుల ఆత్మహత్యలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయన్నారు .ఈ పరిస్థితిని అధిగమించటానికి అఖిలపక్ష రైతు సంఘాలు రైతాంగాన్ని చైతన్య పరచాలన్నారు.దీనిలో భాగంగా జూన్ 5న గుంటూరు పట్నంలో రైతు సంఘాల కలయికతో సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సదస్సుకు జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు సుమన్ సహాయ, కర్ణాటక రైతు సంఘం నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొంటారన్నారు.కావున రైతులు, కౌలు రైతులు, అభ్యుదయ రైతులు, ఆదర్శ రైతులు, వ్యవసాయ రంగనిపుణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, వివిధ రైతు సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పి.జమలయ్య, టి.ఆంజనేయులు, కంచుమాటి అజయ్ కుమార్, కొల్లి రంగారెడ్డి, జొన్నా శివశంకర్, పి.శివాజీ, ఎం.హరిప్రసాద్, కె. శ్రీధర్‌రావు, యు.గనిరాజు, కె.దేవ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

యూనివర్సిటీలో పరీక్షా హాలు వద్ద అధికారులు

ప్రశాంతంగా ఎపి లాసెట్

85శాతం హాజరు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఎపిఎస్‌హెచ్ఇ ఆధ్వర్యంలో నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన లాసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగినట్లు లా సెట్ కన్వీనర్ సత్యనారాయణ శనివారం తెలిపారు. మూడు, ఐదు సంవత్సరాల లా కోర్సుకు, ఎల్‌ఎల్‌ఎం కోర్సులో ప్రవేశానికి రాష్ట్ర వ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాలలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ పరీక్షకు 19,014 మంది దరఖాస్తు చేసుకోగా 16,203 మంది హాజరు అయ్యారని, హాజరు 85 శాతంగా ఉందన్నారు. అన్ని కేంద్రాలలో సజావుగా విజయవంతంగా పరీక్ష జరగటానికి సహకరించిన చీఫ్ సూపరింటెండెంట్‌లకు, ప్రత్యేక పరిశీలకుల కు, పరిశీలకుల కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. లాసెట్ 2023 కి అన్ని విధాల సహకారాన్ని అందించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, ఆచార్య రామమోహన్ రావు, ఆచార్య సుధీర్ రెడ్డి ఆచార్య నజీర్ అహ్మద్, ఆచార్య మాధవి, కార్య నిర్వాహక సిబ్బందికి, సాంకేతిక సహకారాన్ని అందించిన టీ సి ఎస్ సిబ్బందికి లా సెట్ కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పరీక్షా కేంద్రాన్ని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్, కన్వీనర్ సత్యనారాయణ, కో కన్వీనర్ ఆచార్య నాగరాజు, రిజిస్ట్రార్ కరుణ సందర్శించారు. విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి గుంటూరులోని పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

చేనేత వస్త్రాలపై భారీ డిస్కౌంట్

(మొదటి పేజీ తరువాయి)

మాధవరం, బందరు, చీరాల తదితర చేనేత కేంద్రాల్లో తయారైన చీరలు, ధోవతులు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవళ్ళు,,లుంగీలు, పంచెలు, ఖర్చీఫ్‌లు ప్రత్యేక డిస్కౌంట్‌తో విక్రయించడం జరుగుతుందన్నారు. స్టాకు వున్నంత వరకు మాత్రమే ఈ డిస్కౌంట్ సేల్ అందుబాటులో వుంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దేశంలో వ్యవసాయ రంగం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమను పరిరక్షించుకోవలసిన బాధ్యత సమాజంలో అందరిపైనా వుందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను విరివిగా ధరించి నేత కార్మికులను ఆదరించాలని చైర్మన్ చిరంజీవి విజ్ఞప్తి చేశారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. కనుక కేంద్ర ప్రభుత్వం చేనేతకు రూ.5వేల కోట్లు కేటాయించాలని, మహాత్మాగాంధీ భునకర్ యోజన స్కీమ్‌ను పునరుద్ధరించాలని, ఐసిఐసిఐ లాంబార్డ్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, జాతీయ హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని సత్యసాయి జిల్లాలోని ధర్మవరం, కర్నూలులో కోడుమూరు, బాపట్లలో చీరాల, మరికొన్ని జిల్లాల్లో మాస్టర్ వీవర్స్ వద్ద నిల్వ ఉంచిన వస్త్రాలు కొనుగోలు చేసి, కార్మికులకు పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కవుతవరపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చేనేతపై జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా చేనేత కార్మికులకు రూ.5 లక్షల స్కీమ్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి డోకుపర్తి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బిట్రా రాంబాబు, బి.శివభావన్నారాయణ, మూలచంద్ర, సిమెచ్.శ్రీతారామాంజనేయులు పాల్గొన్నారు.

మళ్లీ అకాల వర్షాలు

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిడుగు పడిన సమయంలో సాంబ శివరావు బ్లూ టూత్ పెట్టుకొని ఉన్నట్లు తెలిసింది. పల్నాడు జిల్లాకు చెందిన రెండు కుటుంబాలు పాస్టర్ ఆఫ్ పాలిష్ పనులు చేస్తుం టారు. ఉపాధి నిమిత్తం గుంటూరు లోని సంగడిగుంటలో నివాసము ఉంటున్నారు. మాచర్ల లోని తమ బంధువుల వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ ్తుండగా ఈఘటన చోటుచేసుకుంది.

మేడికొండూరులో పిడుగుపడి మృతి చెందిన బత్తుల సాంబయ్య

యువతి ఫిర్యాదుతో ఎస్‌ఐపై కేసు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

స్థానిక నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో శనివారం ఒక యువతి నిరసనవ్యక్తం చేసింది. కింద కూర్చొని తనకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని అధికారులకు తేల్చిచెప్పింది. నగరంపాలెంలో ఎస్‌ఐగా పనిచేస్తున్న కుంచాల రవితేజ తనను మోసంచేశారని షకీనా అనే యువతి ఆరోపించింది. ఏడాదిన్నరగా తాము ప్రేమించుకుంటున్నామని పెళ్లి చేసుకోమంటే ఇప్పుడు కులాలు వేరని ముఖం చాటేస్తున్నారని తెలిపారు. ఈమేరకు తాడేపల్లిలో ఆమె మీడియాతో మాట్లాడారు.తాను మహిళా సంఘాల సహకారం కోరినట్టు తెలిపారు. ఆ తరువాత నగరం పాలెం పోలీసు అధికారులు ఆమెను పిలిపించారు. ఆమెకు ఎస్‌ఐ రవితేజకు ఉన్న పరిచయాలు,పూర్వపరాలను సిఐ హైమారావు విచారించారు. పెళ్లి చేసుకోమంటే ఎదో ఒక సాకు చెప్పి తప్పించుకుంటున్నారని ఆమె వివరించారు. గట్టిగా అడిగితే తాను తాను పోలీసు అధికారిననీ,నన్నెవరూ ఏమి చేయలేరని బెదిరింపులకు దిగుతున్నారని ఆమె తెలిపారు.తన వద్దన్న వీడియోలను,ఫోటోలను బయట పెడితే తానుంటున్న హాస్టల్ కు వచ్చి చంపుతానని ఎస్‌ఐ రవితేజ బెదిరింపులకు పాల్పడుతున్నారని మహిళ ఆరోపించింది.ఒంటరిగా వచ్చిన,మంది మార్బలంతో వచ్చిన ఏమి చేయలేరని,తాను పోలీస్ డిపార్ట్మెంట్లో అధికారి అంటూ బెదిరిస్తున్నాడని వాపోయింది.నగరం పాలెం స్టేషన్ లో ఎస్‌ఐ ప్రేమ వ్యవహారం విచారించిన సిఐ హైమారావు ఎట్టకేలకు కేసు నమోదుకు ఆదేశించారు. ఎస్‌ఐ రవితేజపై శనివారంరాత్రి కేసు నమోదు చేశారు. అయితే ఎస్‌ఐకి మద్ధతుగా కొంతమంది వైసిపి నాయకులు వచ్చి యువతితో రాజీ ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.

మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలి : డిఎఒ

ప్రజాశక్తి - వినుకొండ

రైతులు ఖరీఫ్ సాగుకు నమయాత్తమవుతున్న సమయంలో తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ. మురళి సూచించారు. ఖరీఫ్ సాగుకు సమాయుత్తంలో భాగంగా వినుకొండ మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో డెమో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కౌలు రైతులు కార్డులు తీసుకోవాలని పచ్చి రొట్టె, పైరు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. పీఎం కిసాన్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని రైతు భరోసా సేవల్ని ఆర్‌బికెల ద్వారా వినియోగించుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 30 రకాల విత్తనాలను (పీఎండీఎస్ కిడ్స్) ` డెమో చూపుతూ రైతులకు అవగాహన కల్పించారు. బెండ, వంగ , డ్రాగన్ ఫ్రూట్ మరియు ఆకుకూరల పంటలను జిల్లా వ్యవసాయ అధికారి మురళి, డిపిఎం అమల కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పురుగుమందులు మరియు ఎరువులు లేకుండా జీరో బడ్జెట్‌తో పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు గ్రామాల్లో ఉన్న జడ్పీఎంఎఫ్ సిబ్బంది ద్వారా నేర్చుకొని సాగు చేసుకోవాల్సిందిగా కోరారు. వినుకొండ ఏ డి ఏ బోయపాటి రవి బాబు మాట్లాడుతూ పంటలకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 50శాతం రాయితీపై జీలుగా , ఫ్రీ మాన్సూన్ డ్రైవ్ సోయింగ్ (పిఎండిఎస్ కిడ్స్) రైతులకు ఆయన పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో చర్చించి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏడిఏ సిహెచ్ రవికుమార్, ఏవోలు అంజిరెడ్డి, రామారావు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ రాజేశ్వరరావు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఉద్యోగులు రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యుత్ కోతల్లేవు

అంతరాయం లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో విద్యుత్ కోతలు అమలు జరగట్లేదని, సాంకేతిక కారణాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎర్పడిన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో జనరేటర్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి వేసవి కాలం దష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రులలో విద్యుత్, మంచినీటి సౌకర్యాలపై వైద్యారోగ్యశాఖ, విద్యుత్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడతూ గుంటూరు లోని ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి, సంక్రమిత వ్యాధులు, చెస్ట్ ఆసుపత్రి , తెనాలి జిల్లా ఆసుపత్రికి సబ్ స్టేషన్లలోని డెడికేటడ్ ఫీడర్ల నుంచి 24 గంటలు విద్యుత్ సరఫరాకు ప్రత్యేక విద్యుత్ లైను ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. అదే విధంగా జిజిహెచ్‌లో 13 జనరేటర్లు, అమరావతి రోడ్డులోని ప్రభుత్వ చెస్ట్, సంక్రమిత ఆసుపత్రిలో 2 జనరేటర్లు, తెనాలి జిల్లా ఆసుపత్రిలో 4 జనరేటర్లు, పొన్నూరు, ప్రత్తిపాడు, కొల్లిపర కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో జనరేటర్లు ఉన్నాయన్నారు. అనివార్య కారణాలతో విద్యుత్ అంతరాయం ఎర్పడినా ప్రభుత్వ ఆసుపత్రులలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తి స్థాయిలో జనరేటర్లు, అవసరం మేరకు డిజిల్, టెక్నికల్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటున్నారన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డా. శ్రావణబాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతి, విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాస బాబు పాల్గొన్నారు.

26న వెంకటపాలెంలో సిఎం సభ

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో ఈ నెల 26 వ తేదీన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొననున్నారు. నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల పథకం' అమలులో భాగంగా ఇంటి పట్టాలను లబ్ధిదారులకు సి ఎం పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం వెంకటపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి సమీపంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన బహిరంగ సభ జరగనుంది. సుమారు 20 ఎకరాలలో సభాస్థలి ప్రాంతంలో వేదిక, గ్యాలరీ ల నిర్మాణం, పార్కింగ్ ప్రదేశాలలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఎం వేణు గోపాలరెడ్డి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్ శనివారం సాయంత్రం అధికారులతో చర్చించారు.సభా ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర రెడ్డి,ఆర్ అండ్ బి ఎస్ఈ నిర్మలా,సి ఆర్ డి ఎ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు నిరాడంబర జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా శంకర్‌విలాస్ సెంటర్‌లోని ప్రకాశం చౌక్‌లో ఆంధ్రకేసరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని, ఎమ్మెల్యే మద్దాళి గిరి తదితరులతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ఒక సామాన్య కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని బ్రిటీషు వారిని గడగడ లాడించిన మహనీయుడని అన్నారు. తెలుగువారి తెగువకు నిలువెత్తు రూపం ప్రకాశం పంతులు అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్లాఘించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే పదవుల కోసం కాక ప్రజల కోసం పరితపించిన మహనీయుల్లో ముఖ్యుడన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించి భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడుగా నిలిచారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిలా దేశానికే కాక మంచి పాలకుడిగా రాష్ట్రానికి వన్నె తెచ్చిన టంగుటూరి సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, ఓం నమః శివాయ సుధాకర్, కార్పొరేటర్ అంబేద్కర్, ఆంధ్రకేసరి అభిమాన సంఘం నేతలు ఐతి సతీష్, బృందా శశి, శ్యామ్, హరిప్రసాద్, సంగీత నత్య అకాడమీ డైరెక్టర్ మేరిగ విజయలక్ష్మి, విజయమాధవి, సత్యవతి, విజయమ్మ, అరవ తిమ్మరాజు, నెరుసు శ్రీను, భాగ్యారావు, కిరణ్, మహేంద్ర గులేచ, రెడ్డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం

ప్రజాశక్తి - వినుకొండ

వక్ఫ్ భూముల క్రయ విక్రయాలు నేరమని ఆవిధంగా వ్యవహరిస్తే స్వాధీనం చేసుకుంటామని అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు, ముస్లిం మైనార్టీ వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షీరీన్ బేగం ఆదేశాలతో పట్టణంలోని వక్ఫ్ భూముల్లో శనివారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. త్వరలోనే ప్రభుత్వ ఆదేశాలతో అన్యాక్రాంతమైన భూముల్ని స్వాధీన పరుచుకుం టామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, జామియా మసీద్ పెద్దలు, పల్నాడు జిల్లా వక్ బోర్డ్ డైరెక్టర్ హఫీజ్ అద్దంకి గౌస్ భాష పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

22వ తేదీ నుండి ఎపిజిఇఎ రిలేదీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగుల సమస్యలపై ఈనెల 22వ తేదీ నుండి అన్ని తాలూకా కేంద్రాల్లో రిలే దీక్షలు చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా తెలియజేశారు. శనివారం నగరంపాలెంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన నాలుగేళ్ల నుండి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించనందువల్లే ఎపిజిఇఎ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం మేరకు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక, పెన్షనర్లకు రావాల్సిన జీతాలకు చట్టబద్ధత కల్పించాలని, మరియు చట్టబద్ధత లేని సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవు ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే జూన్ 1 నుండి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు మహేష్‌బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి, పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తయ్య , ఓపిఎస్ సాధన సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్ఞానదేవ్, దుర్గాప్రసాద్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాసు బ్రహ్మానందరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - నరసరావుపేట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి 30 వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలో పల్నాడు రోడ్డులో గల కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహానికి రాజకీయ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆహ్వానం మేరకు మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 8 ఏళ్ళ పాటు కొనసాగిన కాసు 1970 లో 92 కులాలకు బిసి రిజర్వేషన్‌లు కల్పించారన్నారు. నాగార్జున సాగర్, పోచంపాడు, శ్రీశైలం సాగు నీటి ప్రాజెక్ట్ లు ఆయన హయాంలో రూపుదిదు కున్నాయని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కాసు కుటుంబానికి దక్కుతుందన్నారు. ఇటువంటి మహనీయులు స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

భారతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

- మల ద్వారం సక్రమంగా పని చేయని 8 ఏళ్ల బాలుడికి చికిత్స
- 5 గంటల పాటు శ్రమించి విజయవంతం చేసిన వైద్య బృందం

చికిత్స పొందిన బాలుడు

శస్త్ర చికిత్స చేస్తున్న వైద్య బృందం

ప్రజాశక్తి-నరసరావుపేట

మాట్లాడుతున్న డాక్టర్ కె.నాగేశ్వరరావు

హైదరాబాద్, విజయవాడ,గుంటూరు వంటి మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎంతో అరుదుగా నిర్వహించే శస్త్ర చికిత్సకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని భారతి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ వేదికగా నిలిచింది. శుక్రవారం ఒక అరుదైన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించామని హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మాచర్లకు చెందిన 8 ఏళ్ళ సందీప్ అనే బాలుడికి పెద్దప్రేగులో గ్యాంగ్లియోనిక్ కణాలు పూర్తిగా లేకపోవడం, తద్వారా ప్రేగు యొక్క పెరిస్టాల్సిస్ కదలికను కోల్పోయి (హిర్ష్‌స్ప్రంగ్ వ్యాధి) (ఇబ్బంది కర మల విసర్జనకు) అరుదైన వ్యాధికి గురయ్యాడని చెప్పారు. రక్త మ్యూకోయిడ్ మల ద్వారం ముసుకుపోవడాన్ని హిర్ష్‌స్ప్రంగ్ వ్యాధి అంటారన్నారు. మందం గల మల బయాప్సీ డుహామెల్ శస్త్రచికిత్స ప్రక్రియను 5 గంటల పాటు శ్రమించి వైద్య బందం విజయవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా భారతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ హిర్ష్‌స్ప్రంగ్ వ్యాధితో బాధపడుతున్న సందీప్ పుట్టిన 4 నెలల నుండి మలం బయటికి వచ్చే ప్రాంతంలో నరాలు సక్రమంగా పని చేయక వేరే రూపంలో మలం బయటికి వస్తున్న తరుణంలో వారి తల్లిదండ్రులు ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ అనీలా ద్వారా తమను సంప్రదించగా బాలుడుడికి అన్ని పరీక్షలు నిర్వహించి పరిస్థితి కుటుంబ సభ్యులకు వివరించి ఆరోగ్యశ్రీ ద్వారా బాలుడికి (డెహమేల్ పుల్ త్రు) విజయవాడ ప్రముఖ వైద్యులు ద్వారా శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం బాలుడు సందీప్ పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఇటువంటి శస్త్ర చికిత్స పల్నాడులో ఇంతవరకు ఎక్కడా నిర్వహించలేదన్నారు. ఈ సందర్భంగా బాలుడి కుటుంబ సభ్యులు హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.నాగేశ్వరరావుకు, కార్డియాలజిస్ట్ డాక్టర్' గౌతం, శ్రావణి లకు వైద్య బందానికి కతజ్ఞతలు తెలిపారు.

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-యడ్లపాడు

గుంటూరు జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి, నారా ఫౌం డేషన్ సిఇఒ గోనుగుంట్ల శివ శనివారం మండలంలోని తిమ్మాపురానికి చెందిన పుల్లగూర రమేష్ (సింగయ్య)కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు, కాకుమాను శ్రీను, బొల్లినేని హనుమంతరావు, కె.సాంబయ్య, మాదాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కార్మికులకు ఉపాధి కల్పించండి

ప్రజాశక్తి -అచ్చంపేట

అచ్చంపేట మండలంలోని ప్రధాన ఇసుక రీచ్ ల చామర్రు, కోనూరు, కస్తాల కె.వి పాలెం, కొత్తపల్లి తాడువాయి రీచ్ లలో గతంలో పని చేసిన సుమారు 5000 మంది కార్మికుల ఉపాధి చూపించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందంటూ సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. శనివారం అచ్చంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పొక్లెయిన్‌తో ఇసుక లోడింగ్ చేయించి, కార్మికుల జీవనోపాధికి జగన్ ప్రభుత్వం గండి కొడుతోందన్నారు. అంతేకాకుండా రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయని విమర్శించారు. సాగర్ కుడిక కాలువలో భాగమైన పెదకూరపాడు నియోజకవర్గానికి సాగునీరు అందేవిధంగా పల్నాడు జిల్లాకు అతి చెరువులోనున్న కృష్ణా నది నుండి వ్యవసాయానికి సాగునీరు, లిఫ్ట్ ఇరిగేషన్, తాగు నీటిని అందించేందుకు నిధుల కేటాయింపులో తొలి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి, ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలం వేములూరుపాడు గ్రామంలో హైవే రోడ్డు పక్కన గల పాత రైసుమిల్లు వద్ద ఆరుగురు వ్యక్తులు డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతుండగా గురువారం ఫిరంగిపురం పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి, రూ.10,250/- లను సీజ్ చేశారు.

టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వర్ధంతిని వైసిపి నాయకులు బీసీ డే గా ప్రకటించడంపై టిడిపి నాయకులు నిరసన తెలిపారు. శనివారం పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు పట్టణ, మండల బీసీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో నిరసన తెలియ జేశారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజాల నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బొమ్మినబోయిన నాగరాజు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మేకల సాంబశివరావు, నరసరావుపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి మాట్లాడుతూ పట్టణ వైసిపి బీసీ నాయకులు కొండ మోడు వై జంక్షన్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి విగ్రహం వద్ద ఆయన వర్ధంతి ని బీసీ డే గా వారికై వారే ప్రకటించుకొని సంబరాలు జరుపుకోవడాన్ని ఖండించారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు,పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు యరగాని వెంకట్, పట్టణ బిసి సీనియర్ నాయకులు కుంచపు గంగరాజు, చింతల అజయ్ కుమార్ పాల్గొన్నారు

జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదురు గల స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద చాగంటివారిపాలెం టిడిపి నాయకులు మధిర రామ్మోహన్ రెడ్డి తన మనుమడు భార్గవ్ రామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను జూనియర్ ఎన్టీఆర్ వేడుకలతో కలుపుకుని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. **బెల్లంకొండ:** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ముదిరాజ్ యూత్ సారధ్యంలో జూనియర్ ఎన్టీఆర్ పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శిక్షణా శిబిరానికి పిల్లలను పంపండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ శనివారం సందర్శిం చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం శిక్షణ శిబిరాన్ని వీక్షించారు. 15 రోజుల నుండి నిర్వహిస్తున్న ఈ శిబిరంలో విద్యా ర్థులు ఏం నేర్చుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ సంఖ్యలో పిల్లలు హాజరయ్యే విధంగా చూడాలని గ్రంథాలయ అధికారి నాగుల్ మీరా వలికి చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావ డానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని, గ్రంథాలయంలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే శిబిరానికి పిల్లలను తప్పక పంపాలని కోరారు. కార్యక్రమంలో గ్రం థాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి దార్ల బుజ్జి బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేటలోని గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాల కార్యక్రమాలు గ్రంథాలయాధికారి బి.నాగరాజు ఆధ్వర్యంలో శనివారం జరిగాయి వేసవికాలంలో విద్యార్థులకు గ్రంథాలయంలో కథలు చెప్పటం స్పోకెన్ ఇంగ్లీష్ చిత్రలేఖనం వంటి కార్యక్రమాలను విశ్రాంతి ప్రధానోపాధ్యాయులచే బోధిస్తున్నారు.

బొప్పూడిలో పల్లె నిద్ర

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలములో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బొప్పూడి గ్రామం నం దు పల్లె నిద్ర కార్యక్రమం శనివారం నాడు జరిగింది. ఈ పల్లె నిద్ర గురిం చి ఎస్.ఐ. రాజేష్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557

ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
1.	Mr. Deevi Srinivasa Satyanarayana Charyulu S/o Deevi Radhakrishnama Charyulu GL:78852 Mobile No.7207147911 Mr. Deevi Kiran Deekshith S/o:- Deevi Srinivasa Satyanarayana Charyulu GL No: 78871 Mobile No : 8919446009	An extent of 73 Sq. yards of House site along with RCC roofed Building there in D.No. 929-3 Assessment No. 1799, Situated at Dr.No.12-28 Near Sivalayam Kolakaluru Village Panchayat Tenali Mandal, Guntur Dist AP-522307 Value : Rs.18.76 Lacs
2.	Mr. Deevi Srinivasa Satyanarayana Charyulu S/o Deevi Radhakrishnama Charyulu GL:78852 Mobile No.7207147911 Mr. Deevi Kiran Deekshith S/o:- Deevi Srinivasa Satyanarayana Charyulu GL No: 78871 Mobile No : 8919446009	An extent of 117.33 Sq. yards or 98.11 Sq.mts of House site along with RCC roofed Building there in D.No. 929/4A1 Assessment No. 1723, Situated at Dr.No.12-94/1, Near Sivalayam Kolaka luru Village Panchayat Tenali Mandal, Guntur Dist AP-522307 Value : Rs.6.75 Lacs

Guntur
Dt. 21/05/2023

Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE. NARASARAOPET. PALNADU Dist.
DEBITOR I.P NO. 37/2023.

BETWEEN:-
నల్లబోతు నరసింహారావు (45 సం") S/o రాధాకృష్ణ మూర్తి, R/o D.No 1-1, ఆర్టీసీ బస్టాండ్ ఎదురు, నరసరావుపేట పట్టణం & మండలం, జెసిజెసి పల్నాడు జిల్లా. ... పిటిషనర్.

AND.

ఆతుకూరి సురేష్ మరియు ఇతరులు... రెస్పాండెంట్స్.

R1) ఆతుకూరి సురేష్ (35 సం") S/o చిన్న జమాల్ సైదులు,ఫైనాన్స్ వ్యాపారం, D.No: 3-11, కారంపూడి పోస్ట్ & మండలం, పల్నాడు జిల్లా.
R2) మేకపోతు శ్రీనివాస రెడ్డి (48 సం") S/o చిన్న హనిమిరెడ్డి, చిట్స్ వ్యాపారం, D.No: 4-10, రెడ్డిపాలెం గ్రామం,కారంపూడి పోస్ట్ & మండలం, పల్నాడు జిల్లా.
R3) బొల్లేపల్లి శ్రీనివాసరావు (33 సం") S/o కాశయ్య, ఫైనాన్స్ వ్యాపారం, D.No: 5-11, బ్రహ్మానాయుడు కాలనీ, కారంపూడి పోస్ట్ &మండలం, పల్నాడు జిల్లా.
R4) నంబూరు రమేష్ (40సం") S/o రామకృష్ణయ్య,చిట్స్ వ్యాపారం, D.No: 5-19, కొత్తపాలెం గ్రామం, బెల్లంకొండ మండలం, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి జెసిజెసి.
R5) షేక్. మస్తాన్ షరీఫ్ (50సం") S/o మౌలాలి, ఫైనాన్స్ వ్యాపారం, D.No:10-12, బెల్లంకొండ మండలం,పల్నాడు జిల్లా, సత్తెనపల్లి జెసిజెసి.
R6) సయ్యద్ జబ్బార్ (50సం") S/o ఇమ్రాన్, చిట్స్ వ్యాపారం, D.No: 11-13, బెల్లంకొండ మండలం, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి జెసిజెసి.
R7) భవిరిశెట్టి మల్లి (49సం") S/o నాగేశ్వరరావు, వ్యాపారం, D.No: 10-11-1, పిడుగురాళ్ల పట్టణం & జెసిజెసి, పల్నాడు జిల్లా.
R8) బొల్లేపల్లి కాశయ్య (60సం") S/o రోశయ్య, ఫైనాన్స్ వ్యాపారం, D.No: 5-11, బ్రహ్మానాయుడు కాలనీ, కారంపూడి పోస్ట్ & మండలం,పల్నాడు జిల్లా.
R9) బొందుగ సురేష్ (35సం") S/o శివరాం,చిట్స్ వ్యాపారం, D.No: 9-356, శంకర్ విలాస్ బజార్, అద్దంకి పట్టణం & మండలం, జెసిజెసి, బాపట్ల జిల్లా.
R10) షేక్ జిలాని (50 సం") S/o మాబు, చిట్స్ వ్యాపారం, D.No: 2-35, సత్తెనపల్లి పట్టణం & మండలం జెసిజెసి పల్నాడు జిల్లా.
R11) రాచమడుగు లక్ష్మీ గంగాధర్ (48సం") S/o రామారావు, D.No: 2-91, కట్టెల అడితి బజార్, పిడుగురాళ్ల పట్టణం & మండలం జెసిజెసి పల్నాడు జిల్లా.
R12) గన్నేపల్లి రవి (45 సం") S/o సీతారామయ్య D.No: 10-13, చిట్స్ వ్యాపారం, కొత్తపాలెం గ్రామం, బెల్లంకొండ మండలం, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి జెసిజెసి, పల్నాడు జిల్లా.

సదరు పై నెంబర్ పిటిషన్ లో పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్గా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్ల పై ఐపి దాఖలు చేసియున్నారు. సదరు ఈ ఐపిలో ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఐ.పి దావాలో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకనూ ఇతరులు ఎవరైనా ఉన్నయెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది.19-06-2023 న ఉదయం 10:30 కు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

వాయిదా ది. 19-06-2023.

ఇట్లు.
పి.చక్రపాణి,
పిటిషనర్ తరపు న్యాయవాది,
కేబీఆర్ కాంప్లెక్స్, స్టేషన్ రోడ్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా,
Cell.No. 9885644203.

సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఉన్నత విలువలతో నిరాడంబరంగా జీవించిన సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కే ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం, గుండిమెడలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డేశ్వరంలో సిపిఎం వడ్డేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి వడ్డేశ్వరం పున్నయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. గుండిమెడలో సభలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి ప్రసంగించారు. ముందుగా నాయకులు పిఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సభలో మాట్లాడుతున్న బి లక్ష్మణరావు

పిఎస్, సుందరరావు మాష్టారుకు ఘననివాళి

వాలీబాల్ టోర్నీలో విజేతలకు బహుమతి ప్రదానం

.ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, ఉపాధ్యాయులుగా పనిచేసి, పేదల కోసం వైద్యవృత్తి నేర్చుకుని ఉచిత వైద్యం అందించిన సుందరరావు మాష్టారు వర్ధంతి సందర్భంగా నిడమర్రులో వాలీబాల్ టోర్నమెంట్ సిపిఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలు ముగింపు సభను శుక్రవారం రాత్రి నిడమర్రులో కట్టె పోగు నాగేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. పోటీలలో కామ్రేడ్ నూతక్కి సుందర రావు మాస్టర్ టీం, వెంకట్ టీం మొదటి బహుమతి సాధించారు. విజేతలకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి లక్ష్మణరావు తదితరులు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ సమాజంలో అందరికీ సమాన హక్కులు కావాలని మొదటిగా తన ఇంటి నుండి ప్రారంభం చేసి చూపించాలని, తన చిన్నతనంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పనిచేస్తూ గ్రామాల్లో సహపంక్తి భోజనాలు నిర్వహించడం కోసం కృషి చేశారని తెలిపారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు మాట్లాడుతూ నూతక్కి సుందర్రావు మాస్టర్ తాడికొండ నుండి ఉపాధ్యాయునిగా వచ్చి సేవలందిస్తూ గ్రామంలో ఉన్న యువకులను సాంస్కృతిక చైతన్య పరుస్తూ పల్లెల్లో వైద్యం అందుబాటు లేకపోతే వైద్యం నేర్చుకొని నిడమర్రు చుట్టుపక్కల గ్రామాల్లో ఉచిత వైద్యం అందించారని, అలాంటి ఆదర్శమూర్తిలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం రెండో శాఖ కార్యదర్శి గైరుబోయిన నాగేశ్వరరావు, కట్టె పోగు ప్రకాష్ రావు, కట్టె పోగు వీరయ్య, డివైఎఫ్ఐ నాయకులు మంచి కల పూడి ప్రసన్న , నూతక్కి మరియదాస్, నాగరాజు పాల్గొన్నారు.

మండుటెండలో ఉపాధి పాట్లు

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఉపాధి హామీ కూలీలకు ఇవ్వవలసిన అలవెన్స్ ఉట్టిలో పెట్టారు. టార్గెట్ మాత్రం ఒడిలో ఉంచారు. వామపక్షాల పోరాటాల ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చింది. అమల్లోనికి వచ్చినప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు రకరకాల అలవెన్స్‌లు ఇచ్చేవారు. 2020 నవంబర్ నుండి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఉపాధి హామీ పథకం నడుస్తుంది. పొమ్మనలేక పొగ పెట్టినట్లు కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఉంది. అన్ని రాయితీలను తగ్గించారు. బడ్జెట్లో కోత విధించారు. కేవలం కూలి మాత్రమే ఇస్తున్నారు. పెదకూరపాడు మండలంలో ఉపాధి కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

పనిముట్లు 2016లో ఇచ్చినవే..

2016లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు గడ్డపార ఇతర పనిముట్లను అందజేశారు. పని ప్రదేశంలో నీడ కోసం అప్పుడే పట్టలు ఇచ్చారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే తక్షణ వైద్య సహాయం కోసం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందించారు. మజ్జిగ, మంచినీళ్లకు అలివెన్సు అందించారు. కొలతలు తీసినందుకు మేటుకు మూడు రూపాయలు చొప్పున ఇచ్చేవారు ఇప్పుడు మేట్ల వ్యవస్థను రద్దు చేశారు. దీంతో క్షేత్ర సహాయకులకు పని భారం పెరిగింది.

ఉపాధి పనుల టార్గెట్

మండలానికి సంవత్సరానికి మూడు లక్షల ఇరవై వేల పని దినాలు చేయాలని టార్గెట్ ఇచ్చారు. టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని రకరకాల షరతులు ఎఫ్ఎలకు ఆఫీస్ సిబ్బందికి విధించారు. ఏప్రిల్, మే, జూన్ నెలలో రోజుకు 5000 పని దినాలు చేయాలని పై అధికారులు నిర్దేశించారు. టార్గెట్ కత్తిని చేరటానికి గ్రామాలలో ఏపీవో, ఈసీలు టి ఏ లు ఎఫ్ఏ లు సమావేశాలు నిర్వహించడం. తప్పనిసరిగా పనులకు రావాలని బుజ్జగించడం ఆదేశించడం పరిపాటిగా మారింది. మీకు నిధులు రావాలంటే ఉపాధి పనులు చేయించాలని సర్పంచ్ ఇతర ప్రతినిధుల చేత ఒత్తిడి చేయిస్తున్నారు. ఈ క్రమంలో కనీస వసతులు లేకుండా ఉపాధి హామీ కూలీలు అల్లాడుతున్నారు.

జీవనం కోసం వస్తున్నాం : నానమ్మ

జీవనం కోసం ఉపాధి హామీ పనులకు వస్తున్నామని కాశిపాడు గ్రామానికి చెందిన మంటి నానమ్మ అన్నారు. ఎండలు మండుతున్నాయి. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో రావడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పని ప్రదేశంలో వసతులు కల్పించాలన్నారు.

అలవెన్స్ ఇవ్వాలి : శివ

గతంలో ఇచ్చినట్లుగా అన్ని అలివెన్స్ ఇవ్వాలని పెదకూరపాడు గ్రామానికి చెందిన ఉపాధి కూలీ శివ అన్నారు. గడ్డపార, నీడ కోసం పట్టా, మజ్జిగ, మంచినీళ్లు అందించాలని కోరారు.

మెట్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలి: జోసఫ్

మెట్ల వ్యవస్థను మరల ఏర్పాటు చేయాలని పెదకూరపాడు గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలి జోసఫ్ అన్నారు. ఆ వ్యవస్థ ఉన్నప్పుడు పనిచేయటానికి సౌకర్యంగా ఉందన్నారు. పని కావాలని డిమాండు పెట్టుకోవడానికి కూడా సులభంగా ఉందన్నారు.

పాములతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి

పంటకాల్వ పనిలో ఉపాధికూలీల వేదన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలు పెరిగిన ఎండ తీవ్రతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. మండలంలో 14 గ్రామాలకు కలిపి ఉపాధి హామీ పథకం ద్వారా సుమారుగా 119 పని ప్రదేశాలను గుర్తించగా మే నెల వరకూ 70 నుంచి 80 వేల వరకు పనిదినాలను కల్పించాలని లక్ష్యం ఉంది. ప్రస్తుతం పంట ఉపాధి పనుల్లో కూలీలు కాలువల పనులు చేస్తున్నారు. ఒకొక్క కూలీకి రోజుకు 7 మీటర్ల పొడవు 1 మీటరు వెడల్పు పనిచేయగా రూ. 272 వరకు కూలి పడుతుంది. ఉదయాన్నే 7గంటలకు వెళ్లి 11 గంటల వరకు కూలీలు పనిచేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు కాలువలో గడ్డిని తొలగించే సమయంలో పాములతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పనిని కొలతల ద్వారా కాకుండా యాప్ ద్వారా నిర్దేశిస్తున్నారు. గ్రామాల్లో కొన్ని చోట్ల అసలు పనులే కల్పించలేదనీ కూలీలు తెలుపుతున్నారు. అంతే కాకుండా పని ప్రదేశంలో కూలీలను సౌకర్యాల గురించి అడుగగా వాటిని ఇస్తారా.. అని కూలీలు అమాయకంగా ప్రశ్నిస్తున్నారు. వాటి గురించి అధికారులు వారికి తెలిపిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు లేవు. ఈ విషయంపై ఏపీవో రామారావును వివరణ కోరగా ఈ మేనెల 80 వేల పని దినాలు వరకు లక్ష్యం పెట్టుకున్నామనీ మండలంలో రోజుకు 4వేల వరకూ కూలీలు పనులకు వస్తున్నారనీ రెండు రోజుల్లో 5వేల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. పని ప్రదేశంలో మంచినీరు అందిస్తున్నామనీ, వేసవి తీవ్రత వలన టెంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామనీ తెలిపారు.

ముప్పాళ్ల మండలంలో కాల్వపనుల్లో ఉపాధి కూలీలు

వెనిగండ్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు, నన్నపనేని శివాజి

22న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

వెనిగండ్లలో ఉపాధి పనులు పరిశీలించిన నాయకులు

ప్రజాశక్తి -పెదకాకాని

ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారానికి 22వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ఉపాధి కూలీలకు తెలిపారు. శనివారం మండలంలోని వెనిగండ్ల గ్రామంలో ఉపాధి పనిప్రదేశాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు పలు సమస్యలను నాయకులకు తెలిపారు. ఎండ మండిపోతుందని కనీసం మంచినీళ్లు, మజ్జిగ ఏర్పాటు చేయాలని కోరారు. నెలల పర్యంతం వేతనాలు బకాయలు ఉన్నాయని వాటిని ఇప్పించాలని నాయకులను కోరారు. ఐదువారాల వేతనాలు, ఇవ్వలేదని, రూ.200 పడుతుందని పే స్లిప్‌లు ఇవ్వకపోవడంతో ఎంత కూలి పడుతుందో తెలియడం లేదన్నారు. ఎండలు తీవ్రంగా ఉంటున్నాయని వడగాలు వీస్తున్నాయని కనీసం మంచినీరు అయిన ఇవ్వటం లేదని వాపోయారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వటం లేదని, గతంలో పలుగు, తట్టా, మంచినీటికి ఇచ్చే డబ్బులు కూడా చెల్లించడం లేదని తెలియజేశారు. గత సంవత్సరం వెనిగండ్ల గ్రామంలో రూ.3,63,211/- రావాల్సిందని వీటిని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 15 రోజులకు ఒకసారి చెల్లించే వేతనాలను నెలలు తరబడి డబ్బులు చెల్లించకుండా ఉంటే కూలీలు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. మే నెలలో ఎండలు తీవ్రంగా ఉంటున్నాయని చట్టం ప్రకారం వేతనంలో 3వంతు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని మేట్ల వ్యవస్థ కొనసాగించాలని వారికి పారితోషకం ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో వడదెబ్బ తగలకుండా నీడ కల్పించాలని, మంచినీరు, మజ్జిగ సప్లై చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధుల కేటాయింపు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని ప్రతిరోజు రెండు పూటలా పనిచేయాలనే నిబంధనలు ఉపసంహరించుకోవాలని కూలీలకు పే స్లిప్పులు ప్రతివారం వేతనాలు ఇవ్వాలని, తాగునీటికి రూ.5, పలుగు,పార పదునుపెట్టుకోవడానికి రూ.10 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ సమస్యల పరిష్కాలకు 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

బోడపాటి వెంకటేశ్వరరెడ్డికి ఘన నివాళి

అంతిమయాత్రలో పాల్గొన్న సిపిఎం, రాజకీయపార్టీల నాయకులు

ప్రజాశక్తి-ఫిరంగిపురం

సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బోడపాటి వెంకటేశ్వర రెడ్డి (96) భౌతిక కాయానికి పలువురు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఫిరంగిపురం లో శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లోగుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుండి పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి పేదలకు, గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్, సిపిఎం పూర్వ కార్యదర్శి ఈదా మాధవరెడ్డి, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై రాధాకృష్ణ, ఎన్‌జిఒ మాజీ అధ్యక్షులు బోడపాటి సాంబిరెడ్డి, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు షేక్ సిలార్, పోపూరి సుబ్బారావు, శివకుమారి, గుంటూరు మల్లేశ్వరి, షేక్ మస్తాన్‌వలి, మార్పుల వెంగళరెడ్డి, కె హనుమంతరెడ్డి, డాక్టర్ వెంకటరత్నం, అంకమ్మరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, రంగయ్య హాస్పిటల్ డాక్టర్ టి వెంకటేశ్వర్లు,వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, ఎంపిపి నర్గీస్, జడ్‌పి డి కత్తి రేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితరులు

అమర వీరుల ప్రాణ త్యాగం వృథాకాదు

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్

ప్రజాశక్తి-క్రోసూరు

సమ సమాజం కోసం మృత వీరులు చేసిన ప్రాణత్యాగం వృధా కాదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి జి విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట మృతవీరుల స్మారక సభ 88 తాళ్ళూరు బొడ్రాయి సెంటర్లో సిపిఎం మండల కార్యదర్శి తిమిశెట్టి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ భూమికోసం. భుక్తి కోసం. పీడిత ప్రజల విముక్తి కోసం సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా జరగనటువంటి తెలంగాణ సాయుధ పోరాటంలో సత్తెనపల్లి పాత తాలూకా పరిధిలో 17 మంది ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగం వృధా కాదన్నారు. సమ సమాజం నిర్మాణం జరిగితేనే కార్మికులు కర్షకులు సమస్త జీవుల విముక్తి జరుగుతుందని వారి వారసత్వాన్ని కొనసాగించటానికి సిపిఎం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ ప్రజా పోరాటాలలో చేస్తుంద తెలిపారు. ఈ పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజల మీద తీవ్రమైన భారాలు వేస్తూ ప్రజాసంపదను కార్పొరేట్ అధిపతులకు దోచిపెడుతూ ప్రజల మధ్య కులమత చిచ్చును పెడుతూ రాజకీయ అధికారాన్ని కాపాడుకోవాలని చూస్తున్నా ప్రస్తుత బిజెపి ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయటమే మృతవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని, రైతాంగం ఆత్మహత్యలు, ఆకలి చావులు విపరీతంగా పెరుగుతున్నాయని ఈ పరిస్థితులు మారాలంటే ప్రజలు ఉద్యమాల్లో కలిసి రావాలని కోరారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ సిపిఎం ప్రజల తరఫున రాజీలేని నికరమైన పోరాటాలు చేస్తుందని అన్నారు. సిపిఎం పార్టీ అధికారంతో సంబంధం లేకుండా ప్రజలకు మెరుగైన ఫలితాలు అందించడమే లక్ష్యంగా ఉన్న చరిత్ర ఉందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, గృహ హింస నిరోధక చట్టం లాంటి అనేక ప్రజా అనుకూల చట్టాలను పదవులు తీసుకోకుండా పట్టుబట్టి తీసుకొచ్చిన చరిత్ర ఎర్రజెండాకి ఉందని తెలిపారు. నేడు రాజకీయ పార్టీలు రాజకీయాలు అంటే ప్రజలకు సేవ చేయటం కాదు వ్యాపారం చేసుకోవడం ఆస్తులు పెంచుకోవడం కాపాడుకోవటం లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఇటువంటి రాజకీయాల వలన ప్రజలకు ఉపయోగం లేదని తెలిపారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రవిబాబు మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి వరకు 88 తాళ్లూరు గ్రామంలో ప్రజలు కమ్యూనిస్టులను ఆదరిస్తూ కాపాడుకున్న చరిత్ర ఉందని తెలపారు. మృతవీరుల స్ఫూర్తితో పెదకూరపాడు నియోజకవర్గంలో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా వారికి అండగా కమ్యూనిస్టు పార్టీ నిలబడుతూ ఉద్యమాలు నడుపుతుందని తెలిపారు. నియోజకవర్గంలో నకిలీ విత్తనాల వల్ల రైతులు ఇబ్బందులు పడ్డ, సరైన నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం ప్రవేట్ సంస్థలు ఇబ్బంది పెట్టిన, కార్మికుల హక్కులు కాలరాయాలను చూసిన ,అమరావతి మండలం అత్తులూరు లాంటి గ్రామంలో దళిత ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెట్టాలని చూసినా వారికి అండగా పోరాటాలు నడుపుతున్న చరిత్ర ఎర్రజెండా సిపిఎంకి ఉందని అది మృతవీరుల స్ఫూర్తితో వచ్చిందని మరింత పట్టుదలతో వారి ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట, మండల కార్యదర్శి బి సూరిబాబు, సిహెచ్ పుల్లారావు, రావెళ్ళ వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి మండల నాయకులు మక్కపాటి నరసింహారావు రెంటపాళ్ల గ్రామ నాయకులు బోల్లేపల్లి రామారావు, క్రోసూరు మండల నాయకులు అత్తోట బాలయ్య ఏపూరి వెంకటేశ్వర్లు,సయ్యద్ హుస్సేన్, ముత్యాల పౌలు, గంజిమాల యలసమ్మ, షేక్ మోహిద్దీన్ షేక్ ముస్తఫా, తిమ్మిశెట్టి కుమారి తదితరులు పాల్గొన్నారు. క్రోసూరు రోడ్లోని సత్రం సెంటర్ నుండి స్థూపం వరకు మృతవీరుల స్మారక చిహ్నంతో ఎద్దుల బండి పై ఊరేగిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

సభలో మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్

యం.ఫార్మసీ ఫలితాల్లో హిందూ కాలేజి ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

నాగార్జునా యూనివర్సిటీ విడుదల చేసిన యం.ఫార్మసీ రెండో సంవత్సరం (3, 4వ సెమిస్టర్లు) పరీక్షా ఫలితాల్లో హిందూ ఫార్మసీ విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.భూషణం తెలియజేశారు. ఐదు శాఖలలో మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, వారందరూ డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

శిక్షణలో తయారు చేసిన పేపర్ బొమ్మలతో ఎంవిఎస్ స్కూల్ విద్యార్థులు

జెవివి, సిఐటియు ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

జన విజ్ఞాన వేదిక, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అడవి తక్కెళ్లపాడు, సుందరయ్య కాలనీలోని, ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్‌లో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు రంగు పేపర్లతో వివిధ రకాల పువ్వులు, గ్రీటింగ్ కార్డులు, న్యూస్ పేపర్‌తో రకరకాల టోపీలు తయారు చేయడంలో వల్లభాపురం సౌమ్య విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధి వల్లభాపురం ప్రసాద్ విద్యార్థులకు మ్యాజిక్ చేసి చూపించారు. విద్యార్థులకు మ్యాజిక్ నేర్పించారు. చాలామంది అద్భుతాలు, మాయలు, మంత్రాలు అని చెప్పే వాటి వెనక ఇటువంటి మాయలు మంత్రాలు లేవని దాని వెనుక ఉన్నది కేవలం సైన్స్ సూత్రాలేనని, కావున ప్రతి విద్యార్థి చిన్న వయస్సు నుండే శాస్త్రీయ దక్పదం కలిగి ఉండాలని, నమ్మకాలకి మూఢనమ్మకాలకి మధ్య తేడాను తెలుసుకుని మంచి పౌరులుగా ఎదగాలని ప్రసాద్ చెప్పారు. కార్యక్రమంలో జెవివి జిల్లా సెక్రెటరీ బి.ప్రసాద్, సిఐటియు నాయకులు బి.లక్ష్మణరావు. చిల్డ్రన్స్ క్లబ్ మెంబర్ బి.సుకన్య, నవీన పాల్గొన్నారు.

పేదవాడి ఫ్రిజ్‌కు తగ్గిన గిరాకి

ప్రజాశక్తి-తాడేపల్లి

గ్రామంలో పేదవాడి ఫ్రిజ్‌గా ఖ్యాతి గడించిన మట్టికుండలకు నేడు ఆదరణ కరువైంది. గతంలో ఎండాకాలం వచ్చిందంటే ప్రతి ఇంట్లో మట్టికుండలు కనిపించేవి. 30 సంవత్సరాలు వెనక్కి వెళ్తే ఎండాకాలం, వానాకలం అనే తేడా లేకుండా అందరి ఇళ్లల్లో మట్టికుండలు దర్శనమిచ్చేవి. పేదవాడి ఫ్రిజ్‌గా ప్రాచుర్యం పొందిన మట్టికుండలు ఇప్పుడు దాదాపు కనిపించడంలేదు. గతంలో ప్రతీ గ్రామంలో కుండలు తయారు చేసే కుటుంబాలు కొన్ని ఆ వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవి. నేడు ఆ పరిస్థితి కానరావడంలేదు. ఎండాకాలంలో బయట నుండి వచ్చి వారు నీళ్లు అడిగితే మంచినీళ్లు ఇచ్చిన వారిని నీ కడుపు చల్లగా ఉండాలని మట్టికుండను దృష్టిలో పెట్టుకుని దీవించేవారు. బంధువులు, మిత్రలు ఎవరు వచ్చినా మంచినీళ్లు, మజ్జిగే నాడు గౌరవంగా ఇచ్చేవారు. ఇంటికొచ్చిన అతిథులు కూడా దాన్నే గొప్ప గౌరవంగా భావించేవారు. ఎండలో తిరిగి తిరిగి వచ్చి మట్టికుండల్లో నీరు తాగితే ఎంత హాయిగా ఉంటుందో మాటల్లో చెప్పలేము. తాగితేనే అర్థమవుతుంది. ప్రస్తుతం పేదవాడి ఫ్రిజ్‌కు గడ్డుకాలం దాపురించింది. కుండలు తయారు చేసే కుటుంబాలు ఒక్క మంచినీళ్ల కుండలే కాకుండా శెనగలు, మినుములు, కందులు వేయించడానికి కూడా కుండలు (మంగళం) తయారు చేసేవారు. నేటి ఆధునిక యుగంలో ఈ మంగళం ఊసే కానరావడంలేదు. కట్టెల పొయ్యి పోయి గ్యాస్ పొయ్యిలు వచ్చిన తరువాత వీటి గురించి ఎవరినైనా అడిగితే మాకు తెలియదనే సమాధానం టక్కున చెప్పేస్తారు. ఫ్రిజ్‌లు వచ్చిన తరువాత అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి. తాడేపల్లి పట్టణంలో ఈ వృత్తిని ఆధారం చేసుకుని గతంలో పది కుటుంబాలు జీవనం సాగించేవి. ప్రస్తుతం ఒక్క కుటుంబ మాత్రమే దీనిపై ఆధారపడి జీవిస్తుంది. 20 లీటర్ల మట్టికుండ రూ.300 దాకా అమ్ముతున్నారు. చల్లివేంద్రాలకు ఉపయోగించే వంద లీటర్ల బాణలు రూ.1600 నుంచి 1700 వరకు విక్రయిస్తున్నారు. పూల కుండీలు అయితే రూ.100, ఇళ్ల ముందు వెలిగించే ప్రమిదలు రూ.వెయ్యి నుంచి 1500 వరకు అమ్మకాలు సాగిస్తున్నారు. పిల్లలకు పొదుపు అలవాటు చేసే కిడ్డీ బ్యాంకు రూ.70, దీపారాధనకు ఉపయోగించే కుందులు రూ.120 అమ్ముతున్నారు. ప్రస్తుతం కుండలు, బాణలు, పూలకుండీలు మట్టితో తయారు చేసేవి కృష్ణాజిల్లా వెలగలేరు, ఏలూరు దగ్గర వీరవల్లి దగ్గర మాత్రమే తయారవుతున్నాయి. వెలగలేరుఏలో తయారయ్యే వస్తువులు నాణ్యతగా ఉంటాయని చెబుతున్నారు. వీరవల్లి వద్ద తయారయ్యేవి అంత నాణ్యతగా ఉండవని, ఆ మేరకు ధరలు కూడా తేడా ఉంటాయని చెబుతున్నారు.

40 ఏళ్ల నుంచి ఈ వృత్తిలో ఉన్నాం

శేరు మల్లీశ్వరి, తాడేపల్లి

పుట్టి ఊహ తెలిసిన దగ్గర నుంచి సుమారు 40 ఏళ్ల నుంచి ఈ వృత్తిలోనే ఉన్నాం. సొంత ఇల్లు లేదు. పైసా కూడబెట్టింది లేదు. ఎండాకాలంలో రోజు వెయ్యి రూపాయల నుంచి రెండు వేల రూపాయల వరకు అమ్మకాలు సాగుతాయి. 300 రూపాయల దాకా మిగులుతాయి. ప్రస్తుతం వెయ్యి రూపాయలు కూడా అమ్మకాలు సాగడంలేదు. గతం కంటే అమ్మకాలు బాగా తగ్గాయి. కృష్ణాజిల్లా, ఏలూరు దగ్గర నుంచి కొంత మంది ఇళ్ల వెంట తెచ్చి మాకిచ్చిన ధరకే అమ్మకాలు చేస్తున్నారు. దాంతో మా దగ్గర కొనేవారి సంఖ్య తగ్గింది. భర్త లేకపోయినా ఈ వృత్తి మీద ఆడపిల్లలను పెంచి పెద్ద చేశాను. ఉన్నంతలో వారికి పెళ్లి చేసి అత్తారింటికి పంపించాం. ఏదేమైనా గతం రోజులే బాగున్నాయి.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి-నరసరావుపేట

జగనన్న కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించి ఇళ్ల నిర్మాణంలో పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సంబం ధిత అధి కారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహ శీల్దార్ లు మండల పరిషత్ అధికారులు, జగనన్న కాలనీల ప్రత్యేక అధికారులతో ఈ సమీక్ష నిర్వహించారు. జగనన్న కాల నీలలో జరుగుతున్న ప్రగతి గురించి సాధించాల్సిన లక్ష్యాన్ని గురించి సమీక్షిం చారు. లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులు ఆదేశించారు. జిల్లాలోని జగనన్న కాలనీలకు సంబంధించిన సత్తెనపల్లి,గండ్లూరు కాలనీల్లో అంతర్గత రహదారులు,లెవలింగ్ పనులు పూర్తి చేయాలని, జిల్లాలోని 21 జగనన్న

సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, పక్కన జిల్లా హౌసింగ్ అధికారి వేణుగోపాలరావు

కాలనీలలో తాత్కాలిక నీటి సరఫరాకు ఆదేశించారు. మండలంలోని ఇక్కుర్రు జగనన్న కాలనీలో 10 రోజుల్లో పనులు పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించా లన్నారు. ప్రజా రోగ్య ఎస్.ఈ ని మున్సి పల్ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ తదితర జిల్లా ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వార్డు సెక్రటరీ లకు లక్ష్యం నిర్దేశించాలని కాలనీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా హౌసింగ్ అధికారి ఎస్ వేణు గోపాలరావు జిల్లా పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాల కులు, జిల్లా నీటి యాజ మాన్య సంస్థ పథక సంచాలకులు, పబ్లిక్ హెల్త్ లు, పి.ఆర్.డి లు ఏఈలు,హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటు..నాటు సంగీత విభావరి కరపత్రం ఆవిష్కరణ

సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాల్ లో సాయంత్రం 6 గంటలకు సంగీత విభా వరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ అధినేత డాక్టర్ సుశీల్ కుమార్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. సంగీత విభావరికి సంబంధించి కరపత్రాన్ని కలెక్టరేట్ లో కలెక్టర్ శివ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుశీల్ కుమార్ మాట్లాడుతూ ప్రముఖ గాయకులు ఎం.ఎం కీరవాణి ఆర్ఆర్ఆర్ సినిమాలో ఆలపించిన 'నాటు..నాటు' పాట ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు నిచ్చిన సంధర్భాన్ని పుం స్కరించుకొని ఈ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. తెలుగు కళావేదిక అధ్యక్షులు పి.ఈశ్వరరెడ్డి, ప్రము ఖులు ఓగూరి నాగే శ్వరరావు,తెలుగు సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్, సుశీల్ ఎంటర్టైన్ మెంట్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఈపూరు

ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వల్లెపు శ్రీను శనివారం తెలి పారు. ఎంపీసీ, ఎంఇసి, బైపిసి, సిఇసి గ్రూపులలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ఉంటుందని ఆసక్తిగల విద్యా ర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసి బీసీ విద్యాం ర్థులు రూ. 200 లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 150 లు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మెరిట్, రిజ ర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందని, మరిన్ని వివ రాలకు స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని తెలిపారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్ల ను ప్రారంభించిన కమిషనర్

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

పట్టణంలోని 15 సచివాలయాల్లో ఆర్.ఆర్.ఆర్ సెం టర్ల ను మున్సిపల్ కమిషనర్ కె. షమ్మీ మున్సిపల్ నాయ తకులతో కలసి శనివారం ప్రారంభించారు.ఈ సంద ర్భముగా ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో పనికిరాని మం చాలు, దిండ్లు , పాత బూట్లు , చెప్పులు మరే ఇతర సామాగ్రి ని ఇంట్లో వృథాగా ఉంచకుండా అందుబాటులో ఉన్న సచి వాలయ సిబ్బందికి గానీ, మున్సిపల్ కార్యాలయానికి గానీ సమాచారం ఇస్తే వాటిని ఆర్ ఆర్ ఆర్ సెంటర్లల్లో భద్ర పరుస్తారని చెప్పారు. స్వచ్ఛభారత్ , స్వచ్ఛ మిషన్ , స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలకి ప్రతి ఒక్కరు సహకరించాలని పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన ప్రజలకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయ కులు సిహెచ్ సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్ ఉన్నారు

మంచినీటి చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-రాజుపాలెం

స్థానిక ఆంధ్రాబ్యాంక్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి ఆంజనేయులు ప్రారంభించారు. ఎండ తీవ్రత దష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చటానికి తెలుగుదేశం ఆధ్వర్యంలో ప్రారంభించడం చాలా సంతోషకర విషయమని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా మని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి.పెద్దిరాజు,షేక్ అల్లా భక్షు, గ్రామపార్టీ అధ్యక్షుడు జె.రాజా, ఎల్.బ్రహ్మయ్య, వి.వెంకటేశ్వర్లు,వాసు పాల్గొన్నారు.

'జై భారత్' విద్యార్థినికి 460వ ర్యాంకు

ప్రజాశక్తి-క్రోసూరు

పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్ష ఫలి తాల్లో క్రోసూరులోని జై భారత్ పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థిని కుంభ మౌనిక 460వ ర్యాంకు సాధించినట్లు చీఫ్ కోచెస్ డి. కోటేశ్వరరావు, పి. శ్రీని వాస రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై భారత్ పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన వారిలో పది వేల లోపు ర్యాంకును ఐదుగురు విద్యార్థులు, ముప్పై వేల లోపు ర్యాం కులను ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష కోసం 1,60, 329 అభ్యర్థులు నమోదు చేసుకోగా 1,43,592 మంది హాజరయ్యారని, ఎంట్రెన్స్ పరీక్షలో మొత్తం 1,24,021 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు.

'నెల నెలా... సాహిత్య మేళా'

ప్రజాశక్తి-నరసరావుపేట

కళలను కళాకారుల ను సాహిత్యాలను ప్రోత్సహించాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. 'నెల నెలా సాహిత్య మేళా' కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ శివ శంకర్ శనివారం ప్రారంభించారు. నెల నెలా సాహిత్య మేళా తెలుగు భాష సాహిత్య సమా లోచన పై జరిగిన కార్యక్రమంలో జిల్లా లోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన తెలుగు భాష పండితు లతో కలెక్టర్ కలిసి తెలుగు తల్లికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళలు, కావ్యాలతో ప్రజలను చైతన్య పరిచేందుకు ఎంతోమంది ప్రముఖులు, కవులు, రచయతలు తమ వైవిధ్యమైన రచనలు ద్వారా ప్రసంగాలతో సమ సమాజ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. అటువంటి పల్నాడు జిల్లాలో సాహిత్యాన్ని మరింత ప్రోత్స హించాలని తెలుగు

భాషా ప్రేమికులకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతీనెలా నిర్వహించేలా చూస్తామని చెప్పారు. అనంతరం వ్యాస మహాభారతం,నన్నయ మహాభారతం మధ్య కాలంలో తెలుగు భాష లో వచ్చిన మార్పులు, వ్యత్యాశాలు అనే అంశంపై సమావేశంలో చర్చలు జరిపారు.ఈ అంశాలపై పలువురు ప్రముఖులు మాట్లాడారు. కార్యక్రమంలో వక్తలుగా శ్రీ సత్య శ్రీనివాస అయ్యంగార్, కె.వి. కోటయ్య, డాక్టర్ చేరెడ్డి మస్తాన్ రెడ్డి, పోలెసర్తి రాధాకష్ణ మూర్తి లు ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, తదితరులు

ప్రతి పాఠశాల, కళాశాలలో కన్స్యూమర్ అఫైర్స్ క్లబ్బులు

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రతి కళాశాలలో, పాఠశాలలో కన్స్యూమర్ అఫైర్స్ క్లబ్బులను ఏర్పాటు చేసి ఆయా పాఠ శాలలలో ఉపాధ్యాయున్ని, కళాశాల అధ్యాపకున్ని ఆధ్వర్యంలో క్లబ్బులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్ కోరారు. శనివారం తాడేపల్లి నుంచి వి.సి ద్వారా జాయింట్ కలెక్టర్లు సంబంధిత సివిల్ సప్లై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి జిల్లాలో కన్స్యూమర్ అవేర్నెస్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ గా ఉంటారని ఆయన సూచించారు. పాఠశాలలు కాలేజీలలో కన్స్యూమర్ క్లబ్బులు ఏర్పాటు చేయడం ద్వారా అన్ని శాఖలపై పిల్లలలో అవగాహన పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పౌర సరఫరాల శాఖ సిబ్బందితో సమీక్షిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా ఎమ్మెల్యే స్పాయిట్లను, చౌక ధరల దుకాణాలను, మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్లను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు ఇన్స్పెక్ట్ చేయాలని ఆయన సూచిం చారు. ప్రతి నెల 3వ శుక్రవారం పౌరసరఫరాల శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమీక్షలో జిల్లా సప్లై అధికారి పద్మశ్రీ, పౌరసరఫరాల శాఖ మేనే జర్ వరలక్ష్మి, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ అల్లూ రయ్య తదితరులు పాల్గొన్నారు.

సెంటు స్థలాన్ని సమాధితో పోల్చడం బాధాకరం

స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి-వినుకొండ

పేదలకు ఇచ్చే సెంటు స్థలాన్ని సమాధికి కూడా సరిపోదని ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించడం బాధాకరమని ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం శ్రీశై లం వెళ్తూ మార్గమధ్యంలో వినుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఆగారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మెచ్చుకోవాల్సిన చంద్రబాబు ఈవిధంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం తో ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నారని తెలిపారు. కోస్తా ప్రాంతం విశాలంగా ఉండడంతో ముఖ్యమంత్రి జగన్, పోస్టల్ కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. దేశ, విదేశాల వ్యాపారవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని వివరించారు. వినుకొండలో ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు జరుగు తున్నట్లు తెలిసిందని, రోడ్డు నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

హుస్సేనగరంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని హుస్సేన్ నగరంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాటూరి మెడికల్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో లాయర్ మాగు లూరి హరిబాబు, ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

అనంతవరంలో వర్ష బీభత్సం

ప్రజాశక్తి-క్రోసూరు

క్రోసూరు మండలంలోని అనంతవరం గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. అనంతవరం గ్రామంలో ఉన్నటువంటి మెయిన్ ట్రాన్స్ ఫార్మర్ కూడా కూలి పోయింది. తారా రోడ్డు పై పడిపోయిన కరెంట్ స్థంభాలు, పలు చోట్ల తార రోడ్డు పై ఉన్న కరెంట్ తీగల పై చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ ఆకస్మిక గాలి వాన బీభ త్సానికి ఇళ్లపై ఉన్న రేకులు కూడ పలు చోట్ల గాలికి లేచి పోవడం జరి గింది. అధికారులు చొరవచేసి గ్రామంలో కరెంట్ ను , పునరుద్ధరించాల్సింది గా గ్రామస్తులు కోరుతునారు.

సంచార పశు వైద్య వాహనం అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో పశువైద్యశాలను శనివారం పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కేదారేశ్వర్, తాడేపల్లి మండల పశు వైద్యులు డాక్టర్ నరేందర్ రెడ్డి సందర్శిం చారు. ఈనెల 18వ తేదీన శాసన మండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణ రావు, సిపిఎం పార్టీ నాయకులు గుంటూరు జిల్లా కలెక్టర్ ను కలసి, తాడేపల్లి మండలంలోని వివిధ సమస్యల పరిష్కారం చేయాలని విన్న వించిన క్రమంలో శనివారం పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు, పశు వైద్యులు చిర్రావూరులోని పాడి రైతులను, గ్రామస్తులను కలిసి వివరాలు అడిగి తెలుసు కున్నారు. మండలంలోని అత్యధికంగా పశువులు ఉన్న చిర్రావూరు గ్రామంలో పశువులకు వ్యాధులు సోకినప్పుడు ప్రైవేట్ డాక్టర్ వద్దకు, వేరే గ్రామం వెళ్లాల్సి వస్తుందని రైతులు తెలిపారు. గ్రామానికి పశు వైద్యున్ని నియమించాలని రైతుల కోరగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వారానికి ఒకసారి సంచార పశు వైద్య వాహనం ప్రతి గ్రామానికి వస్తుందని, గ్రామంలోనూ ఏ హెచ్ ఏ అందుబాటులో ఉంటారని, పాడి రైతులు పశు సంచార వైద్య వాహనం ద్వారా సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ కేదారేశ్వర్ తో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి చిర్రావూరు గ్రామం లో గేదలు, గొర్రెలు, మేకలు అత్యధికంగా ఉన్న గ్రామమని, పాడినే జీవనాధారంగా చేసుకొని పాడి రైతులు జీవి స్తున్నారని అన్నారు. కానీ పశువులకు వ్యాధులు సోకినప్పుడు, పాడి రైతులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామంలో పశు వైద్యశాలను నిర్మించి 10 సంవత్సరాల పైబడి ఉన్న ఇప్పటివరకు పశు వైద్యుడిని నియమించకపోవడం అన్యాయమని అన్నారు. కనీసం కార్పొ రేషన్ అధికారులతో మాట్లాడి పశు వైద్య శాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, సం చార పశు వైద్య వాహనాన్ని అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పశు వైద్యాధికారులను వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, సిపిఐ తాడేపల్లి మండల సమితి కార్యదర్శి ముసునూరు సుహాస్, ఇప్పటం సొసైటీ మాజీ అధ్యక్షులు కాసినేడి బాజీ గంగాధర్ రావు, దనేకుల పూర్ణచంద్రరావు, మొక్కపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరులోని పశువైద్యశాల ను సందర్శించిన పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కేదారేశ్వర్, తదితరులు

ఇసుక అక్రమ రవాణా ఆగే వరకు పోరాటం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్/దుగ్గిరాల

. గడువు ముగిసిన గుండి మెడ ఇసుక క్వారీ అక్రమ తవ్వకాలను నిలిపి వేయాలంటూ గత మూడు రోజులుగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ ఇసుక కోరి వద్ద జనసేన నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జన సేన చేపట్టిన ఇసుక క్వారీపై నిరసన కార్యక్రమం మూడవ రోజు అయిన శనివారం తాడేపల్లి పోలీసులు రంగ ప్రవేశం చేసి, నిరసన చేస్తున్న జనసేన పార్టీ నాయకులను అరెస్టు చేసి, పోలీసు వ్యానులలో దుగ్గిరాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొద్దిసేపు గుండి మెడ ఇసుక రీచ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్రమ ఇసుక దందా ఆపాలంటూ, ఇసుక క్వారీ లోకి వెళ్లే లారీలను జనసేన నాయకులు అడ్డుకున్నారు. పోలీసులు అండతోనే ఇసుక క్వారీ అనుమతులు అయిపోయినా కూడా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారంటూ జన సైనికులు ఆందోళన చేపట్టారు. ఆందోళన చేస్తున్న జనసేన నాయకులను పోలీసులు ఈడ్చుకుంటూ పోలీసు వాహనంలో ఎక్కించి,దుగ్గిరాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, పెద్దినేని వేణు,పెనుమాక గ్రామ అధ్యక్షులు చావల గిరి, ఎంటిఎంసి ఉపాధ్యక్షులు శెట్టి రామకష్ణ, యువజన నాయకులు సింగంశెట్టి వెంకట్ తదితరులున్నారు.

ఉత్సాహంగా సాగిన క్రికెట్ పోటీలు

ఫైనల్ పోరుకు సిద్ధమైన సీతసిసి, నాయక్‌సిసి జట్లు

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక కళ్లం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరుగుతోంది. శనివారం సెమీఫైనల్ మ్యాచ్‌లు ముగిశాయి. ఆదివారం జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు సీతసిసి, నాయక్‌సిసి జట్లు పోటీపడనున్నాయి. నేడు జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్.విజయ్‌కుమార్‌రెడ్డి, కళ్లం టెక్స్‌టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, అడిషనల్ కమిషనర్ (రాష్ట్ర ట్యాక్స్) కృష్ణమోహన్‌రెడ్డి హాజరుకానున్నారని కళ్లం ఫౌండేషన్ నిర్వాహకులు కళ్లం గోవిందరెడ్డి, కళ్లం రాజశేఖరరెడ్డి తెలిపారు. ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 64 జట్లు పోటీ పడ్డాయి. మూడో స్థానం ఆరా ఫౌండేషన్ జట్టుకు దక్కే అవకాశం ఉంది. కళ్లం గోవిందరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు.

తెనాలిలో నాలుగు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్లు

ప్రజాశక్తి-తెనాలి

ఇళ్లలో వృధాగా పడిఉన్న వస్తువులను సేకరించి, వాటిని రెడ్యూస్, రీయూజ్, రీ సైక్లింగ్ చేసే విధానానికి పురపాలక సంఘం శ్రీకారం చుట్టింది. మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు ఆదేశాల మేరకు స్థానిక ఐలమ్మ రజక పార్కు, చినరావూరు సత్యనారాయణ లేక్ పార్క్, ఎన్‌సిఆర్‌ఎం స్కూల్, రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రెడ్యూస్, రీయూజ్, రీసైక్లింగ్ (ఆర్‌ఆర్‌ఆర్) కేంద్రాలను ప్రారంభించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం ప్రారంభించారు. ఈ సదర్భ:గా ఆమె మాట్లాడుతూ ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు ఉదయం ఏడు గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకూ అందుబాటులో ఉంటాయన్నారు. ఇళ్ళలో వృధాగా పడిఉన్న బూట్లు,

దుస్తులు, చెప్పులు, పరుపులు, బ్యాగులు, పుస్తకాలు, బొమ్మలు, పాత సైకిళ్ళు, ఎలక్ట్రికల్ ఉపకరణాల వంటివి ఈ కేంద్రాల్లో అందజేయాలన్నారు. వాటిని అవసరమైన వారికి అందజేస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఎ.రామచంద్రావు, శ్రీనివాసరావు, శానిటరి సెక్రటరీలు, నగరదీపికలు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరాన్ని పరిశీలించిన గ్రంథాలయ కార్యదర్శి

ప్రజాశక్తి-తెనాలి

శాఖా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా శిభిరాలు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు కథలు చెప్పటం, కథలు రాయటు, చిత్రలేఖనం, పద్యపఠనం, దేశభక్తి గేయాలు, దేశనాయకుల జీవిత చరిత్రలు వివరించటం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రూరల్ గ్రామం సంగంజాగర్లమూడి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిభిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి(ఎఫ్‌ఎసి) కె.ఝాన్సిలక్ష్మి శనివారం పరిశీలించారు. గ్రంథాలయాధికారి జె.వెంకటేశ్వరరావు విద్యార్థులకు నేర్పుతున్న వివిధ కృత్యాలపై ఆమెకు వివరించారు.

నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో...

అలాగే స్థానిక నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిభిరంలో

విద్యార్థులకు దేశభక్తి గేయాలను, వాటి భావాలను జనవిజ్ఞాన సమితి కార్యకర్త షేక్ అబ్దుల్ హుస్సేన్, విశ్రాంత ఉపాధ్యాయులు బొల్లిముంత కృష్ణ వివరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కె.రమాదేవి మాట్లాడుతూ ఆసక్తి కలిగిన రిసోర్సు పర్సన్లు ముందుకు రావాలని, విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఉచిత వేసవి శిక్షణా శిభిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

'ఆధార్' సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం నందు గల 17 సచివాలయ పరిధి లో గల 23-05-2023 నుండి 24,25,30,31,తేదీలలో ప్రభుత్వ ఆదేశాల అనుసరించి పొన్నూరు పురపాలక పరిధిలో ఆధార్ సెంటర్ లు ఏర్పాటు చేయడం జరిగింది పొన్నూరు పట్టణ ప్రజలు ఈ ఆవకాశం ను విని యోగించు కొని మీ యొక్క ఆధార్ కార్డు సవరణలు కొత్తగా ఆధార్ తీసుకొనుటకు మరియు ఏ విధమైన ఆధార్

పొన్నూరు కమిషనర్ యన్. రాధా

సేవలు వినియోగించవలసిందిగా తెలియజేశారు. 2010నుండి 2016 వ సంవత్సరం లో తీసుకొనవలసిన వారు తప్పనిసరిగా మీ యొక్క ఆధార్ కార్డును రెన్యూవల్ చేయించుకోవాల్సిందిగా పొన్నూరు కమిషనర్ యన్. రాధ తెలిపారు.

సదరు ఆధార్ కార్డు నమోదు కొరకు సవరణ కోసం పి. కల్యాణవర్మ సెల్.9100977400, డి . కిరణ్ సెల్.8341311 సంప్రదించవలసిందిగా తెలిపారు .

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

ప్రజాశక్తి-పెదనందిపాడు

బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ఈరోజు వట్టిచెరుకూరు మండల పరిధిలోని సిఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వింజనంపాడు ఉపాధ్యాయ బందం వింజనంపాడు గ్రామంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వింజనంపాడు గ్రామంలోని బడి ఈడు పిల్లలున్న ఇంటింటికి ఉపాధ్యాయులు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యతోపాటు జగనన్న విద్యా కానుక ద్వారా యూనిఫామ్, షఉస్, బుక్స్, బ్యాగ్, అందించడం జరుగుతుందని అదేవిధంగా జగనన్న గోరుముద్ద ద్వారా పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుని డి కళ్యాణి జయ లూక్ మాట్లాడుతూ విద్యార్థుల సమాగ్రాభివద్ధికి క్రీడలు, పాఠ్యాంశాలు, సహ పాఠ్యాంశాలలో సమగ్ర శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలిజిబెత్ రాణి, శైలజ, డి చంద్రిక, శివకుమారి, డి సుధీర్, నాగమల్లేశ్వరరావు, గేరా మోహనరావు, వీరయ్య, లక్ష్మీ కుమారి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

సిఎం దిష్టిబొమ్మను దహనం చేసిన వారిని అరెస్టు చేయండి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రాజధాని ప్రాంతంలో పేదలకు 50 వేల పైచిలుకు పైగా ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయబోతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పై ఓర్వలేని తనంతో దుశ్చర్యలకు పాల్పడుతున్న టిడిపి నాయకులు శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో పొన్నూరు పట్టణంలోని %బ్రా% రోడులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ అవమానకరంగా చెప్పులతో కొడుతూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ హేమమైన చర్యకు పాల్పడ్డ పొన్నూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పై కేసు కట్టి వారిని వెంటనే అరెస్టు చేయాలని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఎఎన్ యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరిగినది. విశ్వవిద్యాలయంలోని డైట్ మెన్ ఆడిటోరియం లోని ప్రొఫెసర్ వేణుగోపాల రెడ్డి సమావేశ మందిరంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూనివర్సిటీ సైన్స్ కళాశాలలోని 14 విభాగాలకు చెందిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ డైరెక్టర్ ఆచార్య జి వి ఎస్ ఆర్ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య కే వీరయ్య, రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ బి కరుణ, 1976-78 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్తిని ఆచార్య ఎమ్ విజయలక్ష్మి ,1983-85 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థి వై సూర్యనారాయణ,1993-95 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థిని ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ డి. రుద్ర గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ కే గంగాధర రావు అధ్యక్షత వహించారు.

యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, జెవివి ఉచిత శిక్షణతో..

పాటిటెక్నిక్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, జెవివి ఆధ్వర్యంలో మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడుగురాళ్ల వేదికగా నిర్వహించిన పాలిటెక్నిక్ మరియు ఏపీఆర్జేసీ ఉచిత శిక్షణ తరగతులలో పాలిటెక్నిక్‌కు శిక్షణ పొందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. జడ్‌పి హైస్కూలు జానపాడు విద్యార్థి టి బలరామ కృష్ణ 1754, మాచవరం జడ్‌పి హైస్కూలు ఈ చైతన్య కుమార్2733 ర్యాంక్, కృష్ణసాయి దుర్గా పబ్లిక్ స్కూలు నడికుడి టి అశోక్ కుమార్ 3700, పిడుగురాళ్ల జడ్‌పి హైస్కూలు విద్యార్థిని జి శృతి 3837 రాష్ట్ర ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు ఉచిత శిక్షణ పొందిన 10 మంది విద్యార్థులు 10వేల లోపు ర్యాంకు సాధించారని శ్రీనివాసరావు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి విజయసారధి, రాష్ట్ర కౌన్సిలర్ ఖాసిం పీర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జమాల్, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు సాంబశివరావు, ఎస్ఎఫ్ఐ, జెవివి నాయకులు సాయి, హనుమంతరావు అభినందనలు తెలియజేశారు.

ఆళ్ల నాగేశ్వరరావుకు బెస్ట్ లేబర్ పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత ఆళ్ళ నాగేశ్వరరావు బెస్ట్ లేబర్ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన మనం ఫౌండేషన్ వివిధ సంస్థల్లో శ్రామికులుగా పనిచేస్తూ, తమ శ్రమశక్తితో సంస్థకు పేరుతెచ్చిపెడుతున్న శ్రమజీవులకు పురస్కారాలను అందించింది. ఈ నేపథ్యంలో గుంటూరు-2డిపోలో కండక్టర్‌గా పనిచేస్తూన్న ఆళ్ల నాగేశ్వరరావు రచన శ్రమజీవులపై కవితకు 'ఇంటర్నేషనల్ బెస్ట్ లేబర్ అవార్డ్ 2023' ని అందించారు. మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డి.చక్రవర్తి ఆన్‌లైన్‌లో పురస్కారాన్ని శనివారం అందించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆళ్ళను అభినందించారు.

పోటీలను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం

పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన క్విక్ ఫిట్‌నెస్ ఏరేనా ఆధ్వర్యలో రాష్ట్ర సబ్ జూనియర్స్, జూనియర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ పోటీలను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం ప్రారంభించారు. స్థానిక జెట్టి అమ్మయ్య నాగభూషణం సదన్‌లో ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ ఘట్టమనేని సాయిరేవతి నిర్వహణలో రెండు రోజులపాటు జరిగే పోటీల ప్రారంభోత్సవంలో చైర్‌పర్సన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ తెనాలి ప్రాంతం కళలతోపాటు క్రీడల్లోనూ రాణిస్తోందన్నారు. క్రీడాకారులను ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రస్థాయిలో తెనాలి ప్రాంతంలో పోటీలు నిర్వహించటం ఈ ప్రాంతానికే గర్వకారణంగా చెప్పారు. సాయిరేవతి పోటీల వివరాలను, ఎంట్రీలను, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల వివరాలను వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పి.రామకృష్ణ, పరుచూరి రమ్య. తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌బాబును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, డైరెక్టర్ తదితరులు

కిట్స్‌లో అవుట్‌కమ్ బేస్డ్ విద్యపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వారి ఆధ్వర్యంలో శనివారం క్వాలిటీ ఇనీషియేటివ్స్ ఇన్ అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై అధ్యాపకులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.రమేష్‌బాబు హాజరయ్యారు. రమేష్‌బాబు మాట్లాడుతూ అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అనేది విద్యార్థి కేంద్రీకృత బోధన, అభ్యసన పద్దతి అని, దీనిలో పేర్కొన్న లక్ష్యాలు, ఫలితాలు సాధించటానికి కోర్సు డెలివరీ, మూల్యాంకనం ప్రణాళిక చేయటం గురించి వివరించారు. అధ్యాపకులు ఇలాంటి కార్యక్రమాలను ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించవచ్చని కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలు నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యధిక మార్కులు సాధించిన, పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను సత్కరించేందుకు నిర్వహిస్తున్న జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జిల్లా స్థాయిలోను, నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహణ పై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితియ, తతీయ విద్యార్థులకు, ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో అత్యధిక మార్కులు వచ్చిన ఒక్కోకరి చొప్పున సన్మానించి మెడల్, మెరిట్ సర్టిఫికేట్ అందించటం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్ పాఠశాలలో కేటగిరిలో, సంక్షేమ వసతి గహాలు కేటగిరిలో, గురుకుల పాఠశాల కేటగిరిలోను పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రధమ, ద్వీతియ, తతీయ విద్యార్థులను, ప్రభుత్వ కళాశాల కేటగిరిలో, ఏపీఆర్ జేసీ కేటగిరిలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించిన ఒక్కోకరి మెడల్ , మెరిట్ సర్టిఫికేట్, నగదు బహుమతి అందించి సన్మానిస్తారన్నారు. విద్యార్థులతో పాటు, సంబంధిత పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సిపాల్‌కు, తల్లిదండ్రులకూ సన్మానం ఉంటుందన్నారు. నియోజక వర్గ స్థాయిలో మే 25న, జిల్లా స్థాయిలో మే 27న రాష్ట్ర స్థాయిలో మే 31వ తేదీన నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, ఇంటర్ ఆర్ఐఒ సునీత, డిఇఒ శైలజ తదిరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

బ్రిజ్‌బూషణ్‌పై చర్యలు తీసుకోవాలి

రెజ్లర్లకు మద్దతుగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు : మహిళా రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన బిజెపి ఎంపి, రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్‌భూషణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లకు మద్దతుగా ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నగర అధ్యక్షులు జి.రమణ మాట్లాడుతూ బిజెపి చెబుతున్న బేటీ బచావో, బేటీ పడావో నినాదం ఆచరణలో కనిపించట్లేదని విమర్శించారు. రెజ్లర్ల ఆందోళనకు అంతర్జాతీయ స్థాయిలో మద్దతు వస్తున్నా కేంద్రం చర్యలు తీసుకోకపోవటం దారుణమని, మహిళలపై బిజెపికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమని ఎద్దేవా చేశారు.తక్షణమే బ్రిజ్‌బూషన్ ను పదవి నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.స్వాతి, సిఐటియు నాయకులు సత్యనారాయణ, ఖాసింవలి, రంగ, కోటేశ్వరరావు, సుబానీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : మహిళా రెజ్లర్ల పై వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాలు యూటీఎఫ్, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్నాడు రోడ్డు సిపిఎం కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో వినూత్న నిరసన చేపట్టారు. రెజ్లర్ల సమస్యలు పరిష్కరించాల్సిన బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు గురి చేయటం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె హనుమంతరెడ్డి, ముని వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

నరసరావుపేట :భేటీ బచావో, భేటీ పడావో అంటూ ఊదరగొడ్తున్న మోడీ మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను ఎంపి సభ్యత్వం నుంచి తక్షణమే బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని ఎ.పి. మహిళా సమాఖ్య పల్నాడు జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్టు చేసి, ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలని మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఎ.పి.మహిళా సమాఖ్య పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ వినాయకరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో రోజులుగా తమకు న్యాయం చేయాలని పోరాడుతున్న మహిళా మల్ల యోధులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు బోడేపుడి లలిత, దేవి, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, నాయకులు ఉప్పలపాటి రంగయ్య పాల్గొన్నారు.

వినుకొండలో కొవ్వొత్తులతో ప్రదర్శన

గుంటూరులో నిరసన

కష్టాల్లో రాజధాని రైతులు

వీక్షణం

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్లు రాజధాని గ్రామాల్లో పేదలకు ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన లే అవుట్‌లను ఏర్పాటు చేస్తోంది. రాజధానిలో 8 ఏళ్ల క్రితం భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు సంబంధించిన ప్లాట్లు అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం 51 వేల మందికి ఇళ్ల స్థలాలకు చేస్తున్న ఏర్పాట్లతో రైతుల్లో తీవ్ర అసహనం వ్యక్తం అవుతోంది. పేదలకు సెంటు భూమి పంపిణీ నిమిత్తం ప్రభుత్వం దాదాపు 1400 ఎకరాల్లో యుద్ధ ప్రాతిపదికన లే అవుట్‌లను ఏర్పాటు చేసి వారికి ఈనెల 26న పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చూపిస్తున్న ఆసక్తి తమ ప్లాట్ల అభివృద్ధికి కనీసం శ్రద్ధ చూపడం లేదని రాజధాని గ్రామాల రైతులు తీవ్రంగా మధన పడుతున్నారు. 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం పిలుపుమేరకు 24 వేల మంది రైతులు 34,385 ఎకరాల భూమిని భూ సమీకరణ పథకం ద్వారా సిఆర్‌డిఏకు అప్పగించారు. వీరిలో చిన్న, సన్నకారు రైతులు ఎక్కువ మంది ఉన్నారు. రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి భూ సమీకరణలో భూములు ఇచ్చిన వారూ ఐదారు వేలమంది ఉన్నారు. వీరిందరికి మూడేళ్లలో అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లను అప్పగించాల్సి ఉంది. గత ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపలేదు. అప్పట్లో రిటర్నబుల్ ప్లాట్‌ల అప్పగింత కాగితాలపైనే జరిగింది. మొత్తం 63, 462 ప్లాట్లను ఎంపిక చేయగా 42,529 ప్లాట్లు సంబంధిత భూ యజమానులకు సిఆర్‌డిఏ రిజిస్ట్రర్ చేసింది. మిగతా ప్లాట్లకు రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉంది. అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగింతకు ఎకరాకు రూ.కోటి చొప్పున రూ.35వేల కోట్లు ఖర్చు అవుతాయని టిడిపి ప్రభుత్వం అంచనావేసింది. ఇంత నిధులు అప్పటి ప్రభుత్వం సమీకరించలేకపోయింది. దీంతో అభివృద్ధి చేసిన ప్లాట్లు రైతులకు దక్కలేదు. సాధారణలే అవుట్ నిర్మాణం కోసం పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టినా ఎవరి స్థలాన్ని వారికి అప్పగించకపోవడం వల్ల ఈ లే అవుట్లన్నీ ఇప్పుడు చిట్టడవుల్లా మారిపోయాయి. పిచ్చి చెట్లు పెరిగిపోయి ఎవరి ప్లాటు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉంది. ప్లాట్లు ఇతరులకు అమ్ముకోవాలన్నా, బ్యాంకులో రుణం పొందాలన్నా రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రాజధాని రైతులను గత నాలుగేళ్లుగా ఏమాత్రం పట్టించుకోని వైసిపి ప్రభుత్వం ఇప్పుడే ఒకేసారి 51 వేల ఇళ్లస్థలాల ప్లాట్ల అభివృద్ధికి భారీగానే నిధులు వెచ్చిస్తోంది.వచ్చే ఏడాది లోగా 50 వేల ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నారు. ప్రభుత్వ చర్యలను నిలుపుదల చేసేందుకు న్యాయస్థానాల ద్వారా రైతులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో రైతులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. 2015 జనవరి, ఫిబ్రవరి నెలల్లో భూములు ఇచ్చే సమయంలోనే రైతులు అప్పటి టిడిపి నాయకులను నిలదీశారు. మా భూములకు గ్యారంటీఏమిటీ? అభివృద్ధి చేసిన ప్లాట్లు మీరు ఇవ్వకపోతే ఇచ్చే ప్రభుత్వం ఇబ్బంది పెడితే ఏంచేయాలని చాలా గ్రామాల్లో రైతులు ప్రశ్నించారు. అయితే మళ్లీ తామే అధికారంలోకి వస్తామని గజం రూ.లక్ష వరకు పలుకుతుందని టిడిపి నాయకులు ఆశ పెట్టారు. రాష్ట్ర రాజధానిలో తమకు వెయ్యి గజాల ప్లాటు ఉన్నా చాలన్న లక్ష్యంతో రైతులు భూములు ఇచ్చారు. కానీ టిడిపి అధికారం కోల్పోవడంతో అంచనాలన్నీ పూర్తిగా తలకిందులయ్యారు. రైతులు అనుమానించినట్టుగా వైసిపి ప్రభుత్వం అమరావతి అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టింది. దీంతో రైతుల పరిస్థితి అయోమయంగా మారింది.

(ఎ.వి.డి.శర్మ)